క్లుప్తంగా

అవిశ్వాస తీర్మానం నిలిపివేత

గీసుకొండ : గీసుకొండ ఎంపీపీ భీమగాని సౌజన్యపై ఈ నెల 31న అవిశ్వాస తీర్మానానికి మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశాన్ని హైకోర్టు ఆదేశాల మేరకు నిలిపివేశారు. ఐదుగురు ఎంపీటీసీలు తనకు వ్యతిరేకంగా ఇచ్చిన అవిశ్వాస తీర్మానం నోటీసు సరిగా లేదంటూ ఇటీవల ఎంపీపీ హైకోర్టును ఆశ్రయించగా స్టే విధించింది. కోర్టు ఆదేశాల మేరకు అవిశ్వాస తీర్మానాన్ని నిలిపి వేసినట్లు వరంగల్ ఆర్డీఓ ఎం.వాసుచంద్ర పేర ఉత్తర్వులు వెలువడ్డాయని ఎంపీడీఓ వీరేశం తెలిపారు.

సీఐకి సన్మానం



వర్ధన్నపేట : వర్ధన్నపేట సీఐగా విధులు నిర్వర్తించిన సదన్‌కుమార్ ఇటీవల బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా శనివారం ఎంపీపీ అన్నమనేని అప్పారావు, జెడ్పీటీసీ మార్గం భిక్షపతి ఆయనకు ఘనంగా వీడ్కోలు పలికి శాలువాతో సన్మానించారు. ముఖ్యఅతిథిగా ఏసీపీ శ్రీనివాసరావు పాల్గొన్నారు. తుమ్మల యాకయ్య, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

ఎస్సైని కలిసిన నాయకులు

పర్వతగిరి : పర్వతగిరి ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన వీరభద్రరావును హ్యూమన్ రైట్స్, స్వేరోస్ మండల కమిటీ నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. గారే జయరాజ్, బానోత్ రమేష్, కాసర్ల రాజు, నాయకులు రాజు, దినేష్, ప్రణీత్, సుకుమార్, తదితరులు ఉన్నారు

వాటర్‌ప్లాంట్ ప్రారంభం

చెన్నారావుపేట : శుద్ధీకరణ నీటినే ప్రజలు తాగాలని సర్పంచ్ సిద్దన రమేష్, జెడ్పీటీసీ బానోత్ పత్తినాయక్ అన్నారు. ఈ మేరకు మండలంలోని అమీనాబాద్‌లో శనివారం బాల వికాస ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామంలో ప్రజలు తాగునీటికోసం ఇబ్బందులు పడకుండా ఉండేందుకు బాలవికాస ఆధ్వర్యంలో ప్రజల భాగస్వామ్యంతో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశామన్నారు. వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి బాల వికాస బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. మురహరి రవి, ఎస్సై తోట మహేందర్, కందుల ప్రతాప్ రెడ్డి, అలకుంట సంపత్, లింగస్వామి తదితరులు ఉన్నారు.

మరమ్మతు చేయాలి

రాయపర్తి : భారీ వర్షాల నేపథ్యంలో మండలంలోని పెర్కవేడులో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ కూలినట్లు రైతులు తెలిపారు. ఇప్పటికే నాట్లు వేసేందుకు దమ్ము చేశామన్నారు. త్వరగా ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతులు చేయించాలని కోరారు.ఇదే విషయాన్ని విద్యుత్ అధికారులకు తెలపగా త్వరగా మరమ్మతు చేస్తామని హామీ ఇచ్చారు. రైతులు సుతారి వీరయ్య, వీరస్వామి, సుతారి వెంకన్న, శ్రీరాములుపాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి



దుగ్గొండి : రాజ్యాంగ సవరణ ద్వారా ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు కల్లెపల్లి ప్రణయ్‌దీప్ మాదిగ అన్నారు. మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజ్యాంగంలోని ఆర్టికల్–341 ద్వారా వర్గీకరణ చేసుకునే అవకాశం ఉందన్నారు. రాష్ట్రంలోని 19 రిజర్వ్‌డ్ స్థానాల్లో అన్ని పార్టీలు 15 అసెంబ్లీ స్థానాలు మాదిగ ఉప కులాలకే కేటాయించాలని డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జ్ కట్ల రాజశేఖర్, కొలగాని రవి, జన్ను రవి, చింటూ, రాకేష్, తేజ పాల్గొన్నారు.

కోదండరామిరెడ్డి విగ్రహం తొలగింపు

రాయపర్తి : దివంగత నేత, బీజేపీ నాయకుడు కుందూరు కోదండరామిరెడ్డి విగ్రహాన్ని ఆర్చీపై నుంచి తొలగించినట్లు సర్పంచ్ చెడుపాక కుమారస్వామి తెలిపారు. దీనికి సంబంధించిన వివరాలను ఆయన వెల్లడించారు. గ్రామంలో బోనాలు, బతుకమ్మ, వివాహాది శుభకార్యాలకు ఆర్చీ కింది నుంచే వెళ్లాల్సి వస్తుందని దీంతో ఇబ్బందులు తలెత్తుతాయనే ఉద్దేశంతో తమ కుటుంబ సభ్యులైన కుందూరు గోపాల్‌రెడ్డి అనుమతి మేరకు విగ్రహాన్ని తొలగించినట్లు తెలిపారు.

మత్స్యకారులను ఆదుకోవాలి

నల్లబెల్లి : భారీ వర్షాలతో చెరువులు మత్తడి పడడంతో చెరువులోని చేపలు వరదలో వెళ్లిపోవడంతో నష్టపోయిన మత్స్యకారులను తెలంగాణ ప్రభుత్వం అండగా నిలిచి ఆదుకోవాలని గుండ్లపహాడ్, రంగాపూర్ గ్రామాలకు చెందిన మత్స్యకారులు గోనెల సాంబయ్య, రెడ్డి రాజు కోరారు. ఈ మేరకు శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సమావేశంలో మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల వినూత్న నిరసన



నర్సంపేటరూరల్: ఉరి తాళ్లతో నిరసన తెలుపుతున్న గ్రామ పంచాయతీ కార్మికులు

నర్సంపేట రూరల్ : తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తు జీపీ కార్మికులు శనివారం ఉరితాళ్లతో వినూత్న నిరసన వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీ సిబ్బంది కనీస వేతనాలు ఇవ్వలేని స్థితిలో ప్రభుత్వం ఉండడంతో దారుణమని, కనీసం దీక్ష చేస్తున్న పట్టించుకోకపోవడం దారుణమని జేఏసీ జిల్లా నాయకుడు మహేందర్, మండల అధ్యక్షుడు ఆనంద్ అన్నారు. జీపీ కార్మికులు రాజేశ్వర్, కృష్ణ, యాకుబ్, సుధాకర్, రమేష్, శ్రీశైలం, సాంబయ్య, కుమార్, శ్రీనివాస్,స్వామి తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించే వరకూ సమ్మె

సంగెం : మండలంలోని గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న కారోబార్, కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి రెగ్యులరైజ్ చేయాలని, సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగిస్తామని జేఏసీ మండల అధ్యక్ష, కార్యదర్శులు పోశాల రమేష్, సుమన్ అన్నారు. జీపీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం 24వ రోజు చేరుకుంది. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ.. గ్రామాల్లో ప్రైవేట్ కూలీలతో పని చేయిస్తున్నారని ప్రభుత్వం సమస్యలు పరిష్కరించకుంగా ప్రైవేట్ వ్యక్తులతో పనిచేయిస్తే ఊరుకునేది లేదన్నారు. మండల కారోబార్, సిబ్బంది జేఏసీ నాయకులు వల్లెం సుధన్‌రెడ్డి, జాటోత్ నరేందర్, చలపతి, రమేష్, భిక్షపతి, సాయిలు, బోనాల రాజు, మేడిది వెంకటేశ్వర్లు, నీలం శ్రీనివాస్, పల్లకొండ కుమారస్వామి పాతూరి వెంకట్‌రావు తదితరులు పాల్గొన్నారు.

కబడ్డీ ఆడుతూ నిరసన

ఖానాపురం : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె శనివారం కొనసాగింది. ఈ సందర్భంగా కార్మికులు కబడ్డీ ఆడి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం జీపీ కార్మిక జేఏసీ మండల అధ్యక్షుడు కాసు యాకయ్య మాట్లాడుతూ.. ప్రభుత్వం కార్మికులను చిన్నచూపు చూడడం బాధాకరమన్నారు. సమ్మెలో కార్మికులు ఉస్మాన్, కుమారస్వామి, భిక్షపతి, అనిల్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

ఉరితాళ్లతో..

నల్లబెల్లి : తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గ్రామ పంచాయతీ కార్మికులు ఉరి తాళ్లతో వినూత్న నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్, వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు ఎండీ యాకూబ్ పాషా మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వకుండా చాలీచాలని వేతనాలతో తెలంగాణ ప్రభుత్వం వెట్టిచాకిరి చేయించుకుంటుందన్నారు. వెంటనే ప్రభుత్వం చర్చల ద్వారా తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమ్మెలో ఏబీఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొట్ల పవన్ పాల్గొని సంఘీభావం తెలిపారు. గగ్గిల వెంకటేశ్వర్లు, పడాల రాజు, గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.



ఖానాపురం: కబడ్డీ ఆడుతున్న జీపీ కార్మికులు



నల్లబెల్లి: ఉరి తాళ్లతో నిరసన వ్యక్తం చేస్తున్న జీపీ కార్మికులు

సమస్యలు పరిష్కరించాలి

నెక్కొండ : తమ సమస్యలు తక్షణమే పరిష్కరించి, పెండింగ్ వేతనాలను విడుదల చేయాలని గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ మండల అధ్యక్షుడు భూక్యా నరేష్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్‌లో శనివారం జీపీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మెలో ఆయన పాల్గొని మాట్లాడారు. చాలీచాలని వేతనాలతో బతుకుతున్న కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వం మొండి వైఖరి అవలంబిస్తోందని ఆయన ఆరోపించారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేందుకు ఈ నెల 31(సోమవారం) కలెక్టరేట్ ఎదుట చేపట్టే ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్మికులు సాయిలు, వీరస్వామి, శ్రీనివాస్, రవికిశోర్, సతీష్, మోహన్, హైమ, లక్ష్మి, యాగలక్ష్మి, ఉపేంద్ర, సుజాత, రాధిక, సబిత, కళ, లచ్చమ్మ, రామనర్సమ్మ, స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

ధర్నాను విజయవంతం చేయాలి

చెన్నారావుపేట : తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 31న కలెక్టరేట్ ఎదుట తలపెట్టిన ధర్నాను విజయవంతం చేయాలని జీపీ కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు కంచె దూడయ్య పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్మికులపై వేధింపులు, అక్రమ తొలగింపులు ఆపాలని డిమాండ్ చేశారు. పుట్టికల ప్రభాకర్, రాజు, వెంకట్‌రెడ్డి, కుసుమ సురేష్, పాషా, బాబు, రాజేందర్, యాకయ్య, శ్రీను, రమేష్, రవి, పూల్‌సింగ్, ఉపేందర్, సాంబయ్య ఉన్నారు.

24వ రోజుకు చేరిన సమ్మె..

దుగ్గొండి : సమస్యలు పరిష్కరించాలని మండల కేంద్రంలో జీపీ కార్మికులు చేపట్టిన సమ్మె శనివారం 24వ రోజుకు చేరాయి. నెలకు వేతనం రూ. 19500 చెల్లించాలని లేని పక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని జేఏసీ అధ్యక్షుడు గాదం రాజాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పొన్నం రమేష్, ముస్కు రాజు, పుట్టపాక రాజేందర్, స్వామి, కృష్ణమూర్తి, భాస్కర్, భిక్షపతి, సదయ్య పాల్గొన్నారు.



దుగ్గొండి: జీపీ కార్మికుల దీక్షలు



సంగెం: నిరసన తెలుపుతున్న కార్మికులు



నెక్కొండ: అంబేడ్కర్ సెంటర్‌లో..



చెన్నారావుపేట: సమ్మెలో పాల్గొన్న కార్మికులు

ప్రజలు ఇబ్బంది పడొద్దు

● ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

నెక్కొండ : అధిక వర్షాలకు ధ్వంసమైన రోడ్ల మరమ్మతు పనులు త్వరగా చేపట్టి ప్రజల ఇబ్బందులను తొలగించాలని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ మేరకు శనివారం మండలంలోని వట్టి వాగు ఉధృతితో చంద్రుగొండ, అమీన్‌పేట శివారు రోడ్డు మరమ్మతు పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నెక్కొండ పట్టణ సమీపంలో పెట్రోల్ బంక్ వద్ద వరద తీవ్రతకు పూర్తిస్థాయిలో కోతకు గురై రాకపోకలకు అంతరాయం ఏర్పడిందన్నారు. ప్రయాణికులు, ప్రజలు పడుతున్న ఇబ్బందులను గమనించి యుద్ధప్రాతిపదికన మరమ్మతు పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించామన్నారు. ఆర్అండ్‌బీ డీఈ రమాదేవి, నెక్కొండ సీఐ హథీరాం నాయక్, ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు మరమ్మతు పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

కేసీఆర్ కుటుంబమే అభివృద్ధి

● మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

ఖానాపురం : ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం ప్రజలకు ఒరిగిందేమి లేదని కేవలం కేసీఆర్ కుటుంబమే అభివృద్ధి చెందిందని మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. ఈ మేరకు మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో మాధవరెడ్డి సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎంతో మంది బలిదానాలతో సోనియాగాంధీ ప్రత్యేక రాష్ట్రాన్ని ప్రకటించిందన్నారు. సంక్షేమ పథకాలు ప్రజలకు అందాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే సాధ్యమన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం కార్యకర్తలు శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల జగన్‌మోహన్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు, నాయకులు వేములపల్లి వెంకటప్రసాదరావు, రత్నాకర్ రావు, శాఖమూరి ముఖేష్, ఎడ్ల భిక్షంరెడ్డి, ముస్తఫా, పల్నాటి శ్రీనివాస్, కందుల సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌దే అధికారం

చెన్నారావుపేట : వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. ఈ మేరకు శనివారం మండలంలోని ఎల్లాయగూడెం గ్రామానికి చెందిన మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షుడు పోతరాజు నర్సయ్య, జక్క సాయిలు, బొమ్మెర దూడాలు బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్ అధ్యక్షుడు జినుకుల కనకమల్లు, చిప్ప ఈశ్వర్ ఆధ్వర్యంలో దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో భూక్యా గోపాల్‌నాయక్, భాష బోయిన రమేష్, భద్రయ్య, వెంకన్న ఉన్నారు.



ఖానాపురం: పార్టీలో చేరిన వారితో మాధవరెడ్డి

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

దుగ్గొండి : మండలంలోని తిమ్మంపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు కోమాండ్ల రాజేందర్ రెడ్డి, హనుమాండ్ల సంతోష్ ఆధ్వర్యంలో పలువురు ఏఐసీసీ సభ్యుడు దొంతి మాధవరెడ్డి సమక్షంలో శనివారం కాంగ్రెస్‌లో చేరారు. ఈసందర్భంగా మాధవరెడ్డి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబం తప్ప ఎవరూ బాగుపడలేదన్నారు. నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు ఎర్రల్ల బాబు, ఒలిగే నర్సింగరావు, పెండ్యాల సాంబయ్య, గిన్నె నర్సింహాస్వామి, రమేష్, బాలయ్య, ఆగయ్య, కోమాండ్ల సమ్మిరెడ్డి, భాస్కర్, స్వామి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీటీసీ సభ్యులు సహకరించాలి

ఎంపీపీ బాదావత్ విజేందర్

చెన్నారావుపేట : ఈ నెల 15న నర్సంపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వైఎస్ ఎంపీపీ, పార్టీ మండల కన్వీనర్ కంది కృష్ణారెడ్డిని ఆత్మరక్షణలో భాగంగా దురదృష్టవశాత్తు బాధపెట్టినందుకు చింతిస్తున్నానని ఎంపీపీ బాదావత్ విజేందర్ తెలిపారు. ఈ మేరకు ఎంపీపీ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. కృష్ణారెడ్డిపై గౌరవం ఉన్నప్పటికీ క్షణికావేశంలో జరిగిన ఘటనకు బాధపడుతున్నట్లు పేర్కొన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన ఘటన విషయంలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డికి, పార్టీ పెద్దలకు క్షమాపణ చెప్పారు. ఎమ్మెల్యేతో, పార్టీ పెద్దలతో కలిసి పనిచేయాలనుకుంటున్నానని, గిరిజన నిరుపేదనైన తనపై పెట్టిన అవిశ్వాసమునకు పోకుండా, పార్టీ సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని, తన ఎంపీపీ పదవి కాలాన్ని పూర్తిగా కొనసాగించేందుకు పార్టీ పెద్దలు, ఎంపీటీసీ సభ్యులు సహకరించాలని కోరారు. భవిష్యత్‌లో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, పార్టీ పెద్దలతో కలసి తాను పనిచేస్తానని ఆయన వెల్లడించారు.

పంట నష్టపరిహారం ఇవ్వాలి



సమావేశంలో మాట్లాడుతున్న తిరుపతి రెడ్డి

వర్ధన్నపేట : అధిక వర్షాలతో పంట నష్ట పోయిన రైతులకు పరిహారం అందించాలని తెలంగాణ జన సమితి(టీజేఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలిశాల రాజేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని ఇల్లందలో ఆయన విలేకరులతో మాట్లాడారు. వర్ధన్నపేట నియోజకవర్గం పరిధిలోని అన్ని మండలాలు, గ్రామాల్లో పంట పొలాలు నీట మునిగి రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. అదే విధంగా వర్షాలకు దెబ్బతిన్న రోడ్లను బాగు చేయాలని, గ్రామాల్లో ఇళ్లు కూలిన బాధిత కుటుంబాలను ఆదుకోకుండా ప్రభుత్వం చోద్యం చూస్తోందని ఎద్దేవా చేశారు. గతేడాది వర్షాలకు నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించలేని ప్రభుత్వం ఇప్పుడు ప్రాథమిక అంచనాల పేరుతో హడావుడి చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఎకరాకు రూ.25 వేలు నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

వరద బాధితులకు పరిహారం చెల్లించాలి

నల్లబెల్లి : వరద బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతి రెడ్డి అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నాలుగు రోజులుగా కురిసిన అతి భారీ వర్షాలతో పంటలు తీవ్రంగా నష్టపోగా, ఇల్లు కూలిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. వరద ప్రవాహంలో మృతి చెందిన వారి కుటుంబాలకు రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. నాయకులు వైనాల అశోక్, ఇస్తారు శేఖర్ గౌడ్, చార్ల శివారెడ్డి, పెంతల కొండా రెడ్డి, మాలోత్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం



నర్సంపేట: సాయం అందజేస్తున్న బాల్యమిత్రులు



దుగ్గొండి: నివాళులర్పిస్తున్న ఆకుల శ్రీనివాస్

నర్సంపేట /నర్సంపేట రూరల్ : నర్సంపేటకు చెందిన మిట్టపల్లి సుధాకర్ ఇటీవల మృతి చెందాడు. కాగా 1987–88 నర్సంపేట బాలుర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదోతరగతి చదివిన బాల్యమిత్రులు శనివారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి మృతుడి భార్య సునీతకు రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో ఎస్‌కె.సర్దార్, గుంటి ప్రకాశ్, పుట్టపాక రమేష్, కోదాటి మోహన కృష్ణ, దార్ల రవీందర్, సాంబరాజు మల్లేషం, బేతి శ్రీనివాస్, సబ్బాని రమేశ్, అయూబ్, ప్రభాకర్, జెట్టి రవి, రాజు పాల్గొన్నారు.

మదన్‌కుమార్‌కు పరామర్శ

బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకుడు డాక్టర్ గుండాల మదన్‌కుమార్ అనారోగ్యంతో వరంగల్‌లోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, నర్సంపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ డ్యాగల శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి పెండెం భాస్కర్, బహుజన నాయకుడు ఒంటరి రాములు శనివారం ఆస్పత్రికి వెళ్లి మదన్‌కుమార్‌ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

ఎమ్మెల్యే పెద్ది పరామర్శ

చెన్నారావుపేట : మండల కేంద్రంలో ఇటీవల మృతి చెందిన దొంతి యాదమ్మ, పిట్టల కార్తీక్, మాదాసి స్వామి వారి కుటుంబాలను ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి శనివారం పరామర్శించారు. మృతుల చిత్రపటాల వద్ద నివాళులర్పించారు. కంది కృష్ణారెడ్డి, సత్యనారాయణ, సర్పంచ్ మల్లయ్య, గఫ్ఫార్, రాంరెడ్డి, బాబు, శ్రీను నాయకులు ఉన్నారు.

ఆర్థికసాయం

దుగ్గొండి : మండలంలోని మల్లిపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు మాస రాజు తల్లి రాధ అనారోగ్యంతో శనివారం మృతి చెందింది. కాగా రాధ మృతదేహాన్ని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ సందర్శించి నివాళులర్పించారు. నర్సంపేట ఎమ్మెల్యే ఆదేశాల మేరకు రూ.10వేల ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ నాయకులు వంగేటి అశోక్‌కుమార్, అంబీరు రమేష్, తలారి గణేష్, దానం వీరేందర్, ప్రభాకర్, అశోక్, కుమారస్వామి, రమేష్, శ్యాంసుందర్, రవి పాల్గొన్నారు.

మత సామరస్యానికి ప్రతీక మొహర్రం



దుగ్గొండి: రేబల్లెలో పీరీల ఊరేగింపు



వర్ధన్నపేట: పీరీలను ఊరేగిస్తున్న ముస్లింలు

నర్సంపేట : ఇస్లాం మతసామరస్యానికి ప్రతీక మొహర్రం అని మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ అన్నారు. ఈ మేరకు నర్సంపేటలో శుక్రవారం రాత్రి పీరీల ఉత్సవాలను ఎండి.అఖిల్‌పాషా, ఎండి.జలీల్ ఆధ్వర్యంలో నిర్వహించగా పీరీలకు చందనం దట్టీలు సమర్పించే కార్యక్రమంలో సాంబయ్యగౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. మహ్మద్ ప్రవక్త వారసులు ఇస్లాం మత పరిరక్షణకు చేసిన కృషికి నిదర్శనంగా తొమ్మిది రోజులు పీరీల ఉత్సవాలు నిర్వహిస్తామన్నారు. ఊరంతా ప్రదర్శనలు చేసి పదో రోజు పీరీలను నిమజ్జనం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎండి.ఖలీల్, ఎండి.ఆఫీస్, ఎండి.మహబూబ్, ఎండి.జాహర్, ఎండి.హైమత్, చిన్నారులు, మహిళలు పాల్గొన్నారు.

చెన్నారావుపేటలో..

చెన్నారావుపేట : త్యాగానికి, మత సామరస్యానికి ప్రతీక మొహర్రం అని సర్పంచ్ కుండె మల్లయ్య, తొప్పెట రమేష్ అన్నారు. ఈ మేరకు చెన్నారావుపేట, లింగాపురంలో మొహర్రం జరుపుకున్నారు. ఈ సందర్భంగా పీరీల వద్ద పాలు పొంగించి ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లింలు ఎండి అయ్యూం, జెడ్పీ కో ఆప్షన్ సభ్యులు రఫీ, భాషా, మండల కన్వీనర్ కంది కృష్ణారెడ్డి, ముద్దసాని సత్యనారాయణరెడ్డి, జున్నూతుల రాంరెడ్డి, కంది కృష్ణ చైతన్య, సర్పంచ్‌లు, వార్డు సభ్యులు తదితరులు ఉన్నారు.



నర్సంపేట: చందనం, దట్టీలు తీసుకు వస్తున్న వేముల సాంబయ్యగౌడ్

పీరీల ఊరేగింపు

వర్ధన్నపేట : వర్ధన్నపేట పట్టణంతో పాటు మండలంలోని గ్రామాల్లో ముస్లింలు శనివారం మొహర్రం పండుగ జరుపుకున్నారు. పలు వీధుల్లో పీరీలను ఊరేగించారు.

దుగ్గొండిలో..

దుగ్గొండి : మండలంలోని పలు గ్రామాల్లో మొహర్రం వేడుకలను శనివారం నిర్వహించారు. పానకల్, రేబల్లె, దుగ్గొండి గ్రామాల్లో పీరీలను ఊరేగించి, పలువురు భక్తులు పీరమ్మలకు దట్టీలు కట్టి మొక్కులు చెల్లించుకున్నారు. మహ్మద్ ఇమాం సాహెబ్, రాధా బాయి, ప్రభాకర్, ఐలయ్య, కిషన్, అఖిల్ పాల్గొన్నారు.



చెన్నారావుపేట: లింగాపురంలో పీరీలు ఊరేగిస్తున్న సర్పంచ్ రమేష్, మత పెద్దలు

డ్రైవింగ్ లైసెన్స్ మేళాను వినియోగించుకోండి



రాయపర్తి : ఎర్రబెల్లి దయాకర్ రావు ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళాకు ఇంకా రెండు రోజులే దరఖాస్తులు స్వీకరిస్తారని జెడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్ తెలిపారు. శనివారం అభ్యర్థుల నుంచి దరఖాస్తులను స్వీకరించినట్లు తెలిపారు. ఈ ఉచిత డ్రైవింగ్ మేళాను స్థానికులు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పూస మధు, ప్రోగ్రాం నియోజకవర్గ కోఆర్డినేటర్ కర్నూరి రత్నాకర్‌రెడ్డి, మండల ఇన్‌చార్జ్‌లు అశ్రఫ్‌పాషా, సంకినేని ఎల్లస్వామి తదితరులు పాల్గొన్నారు.